SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 277
విజయవాడ, సోమవారం 10-1-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

భారత్‌కు చైనా బెదరింపుపై శాస్త్రి-కోసిగిన్ సమాలోచనలు

పెకింగ్ చర్యవల్ల తాష్కెంట్ సమావేశంలో కొత్త పరిణామం

తాష్కెంట్ చర్చల సాఫల్యానికి భుట్టో అవరోధం

తాష్కెంట్, జనవరి 9 : కాశ్మీర్, తదితర సమస్యల పట్ల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ వైఖరి ఏ మాత్రం సడలక పోవటానికి పాక్ విదేశాంగ మంత్రి భుట్టో ముఖ్యకారణం.

రష్యన్లు ఎంతో కష్టించి కృషిచేస్తున్నా భారత్—పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదరటానికి భుట్టో ప్రధాన అవరోధమని భావించటం జరుగుతున్నది.

భారత్—పాక్ సంఘర్షణ అనే విస్తృత్త చర్చలో అంతర్భాగంగా కాశ్మీర్ సమస్యను చర్చించ వచ్చునని ఉభయ పక్షాలలోను చాలామంది భావిస్తున్నారు. అయితే భుట్టో మాత్రం దానిని గట్టిగా వ్యతిరేకిస్తున్నారు.

...

(వాషెన్)

భారత్-పాక్ అధినాయక చర్చల పురోగతికి అవరోధం

తాష్కెంట్, జనవరి 9:

భారత్-పాక్ నాయకుల చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభన యింకా కొనసాగుతూనే ఉండగా, నేటి ఉదయం భారత ప్రధాని శ్రీ శాస్త్రి సోవియట్ ప్రధాని కోసిగిన్ రెండున్నర గంటల సేపు చర్చించారు.

భారత — సోవియట్ ప్రధానుల చర్చలకు సూడా అధికార పూర్వకమైన సమాచారమేదీ తెలియలేదు. తమ సరిహద్దుపై భారత్ అతిక్రమణలు జరుపుతున్నదని ఆరోపిస్తూ, అవి కొనసాగితే ఎదురు దెబ్బ తీయగలమని భారత్‌ను చైనా బెదరిస్తూ పంపిన లేఖను అనుసరించి శ్రీ శాస్త్రి, కోసిగిన్ చర్చించి ఉంటారని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ పత్రం విషయం నిన్నరాత్రే వెల్లడైనది.

అయూబ్‌ను నేను తాను కలుసుకొనున్నట్లు ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న రాత్రి ప్రకటించారు. కాని నేడు అధినాయక సమావేశం ఎప్పుడు జరిగేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

భారత్— పాక్ చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభన పరిష్కారం నేటి సమావేశంపైననే ఆధారపడి ఉన్నది.


...

కోసిగిన్ దౌత్య నైపుణ్యం
పరిశీలకవర్గాల ప్రశంస

తాష్కెంట్, జనవరి 9 : సోవియట్ ప్రధాని కోసిగిన్ తాష్కెంట్‌లో వారం రోజులుగా సాగుతున్న భారత్—పాక్ అధినాయక చర్చలలో ప్రపంచ రాజనీతిజ్ఞుడుగా ఆవిర్భవించారు. తమ దేశ పంచవర్ష ప్రణాళికా కార్యక్రమాన్ని ప్రస్తుతానికి వాయిదా వేసుకొని తాష్కెంట్ సమావేశ సాఫల్యానికి ఆయన నిర్విరామంగా కృషి చేస్తున్నారు.

ఈ పరిణతి ఆయనకు అన్ని విధాలా తగినదే కాక, సోవియట్ ప్రభుత్వాధినేతగా ఆయన గౌరవ ప్రతిపత్తులు ఇనుమడించాయి.

1964 అక్టోబర్‌లో శ్రీ కోసిగిన్ సోవియట్ ప్రధాని పదవిని చేపట్టినప్పుడు ...



బిమల్ రాయ్ మృతికి చవాన్ సంతాపం

న్యూఢిల్లీ, జనవరి 9 : బిమల్‌రాయ్ మృతికి తీవ్ర సంతాపం తెలుపుతూ రక్షణ మంత్రి శ్రీ చవాన్ తాష్కెంట్ నుంచి బిమల్‌రాయ్ భార్యకు "కేబిల్" పంపించారు.

"భారతదేశం సినీ ఘర్త మృతితో ఒక గొప్ప కళాకారుని కోల్పోయింది" అని ఆయన పేర్కొన్నారు.

కోయంబత్తూరు, జనవరి 7 : శ్రీరం పేట వడవలడే ఒక పోస్టాఫీసుకు నేడిక్కడ కేంద్ర ప్రభుత్వ కమ్యూనికేషన్స్ శాఖ ఉప కార్యదర్శి శ్రీ ఫిలిప్ ప్రారంభోత్సవంచేశారు.

జకర్తాలో 3 వేలమంది విద్యార్థులకు ఉద్వాసన

యూనివర్సిటీలలో 115మందిఅధ్యాపకులబర్తరఫ్

జకార్తా, జనవరి 9 : గత అక్టోబర్ 1 నాటి కమ్యూనిస్టుల తిరుగుబాటు యత్నంతో సంబంధం కలిగి ఉన్నందుకు గాను 3 వేల మంది విద్యార్థులను ఇండోనీసియా విశ్వవిద్యాలయాల నుంచి తొలగించారు.

115 మంది అధ్యాపకులు, యూనివర్సిటీ అధికారులను కూడా బర్తరఫ్ చేశారని అంతారా వార్తా సంస్థ తెలుపుతున్నది.

జనవరి 11 న శాస్త్రి కాబూల్ పయనం

తాష్కెంట్, జనవరి 9 : ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జనవరి 11 న కాబూల్ బయలుదేరి వెళ్ళగలరని తెలుస్తున్నది. ...

తాష్కెంట్‌లో పాక్ మొండి వైఖరికి చైనా పరోక్ష ప్రేరణే కారణం

భారత్‌కు పెకింగ్ కొత్త బెదరింపుపై పరిశీలక వర్గాల అభిప్రాయం

తాష్కెంట్, జనవరి 8 :

మూడు పది జాలంలో తీవ్ర హెచ్చరిక చేస్తూ చైనా పంపిన లేఖను గురించి భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఝా చేసిన వ్యాఖ్యలలో పాకిస్తాన్ ప్రస్తావనే లేకపోయినా, తాష్కెంట్ చర్చలలో గత 24 గంటలలో పాకిస్తాన్ మరింతగా కఠినమైన వైఖరిని ప్రదర్శించటం ఆయన దృష్టిలో ఉన్నదనే విషయం సుస్పష్టం.

తాష్కెంట్‌లో జరిగే చర్చలన్నిటిలో కాశ్మీర్ సమస్యకు ప్రాధాన్యం ఇవ్వకపోవటం గమనార్హం.

భారత్‌కు చైనా తీవ్ర హెచ్చరికచేస్తూ ఒక పత్రాన్ని పంపినట్లు, ...

భారత్— పాక్ సంబంధాలు క్లిష్టంగా ఉండగా చైనా జోక్యం చేసుకోవటానికి నాలుగు నెలల కాలంలో ఇది రెండవ పర్యాయం.

గత సెప్టెంబర్‌లో భారత్— పాక్ పోరాటం ఉధృతంగా జరుగుతున్న దశలో కూడా, "తీవ్ర పరిణామాలు ఉంటాయి" అని చైనా భారత్‌ను బెదిరించింది.

...

మరింతసమర్థంగ కంబోడియా వియత్నాం సరిహద్దుపర్యవేక్షణ

ప్రతిపాదన పరిశీలనకు అమెరికా సమ్మతి

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, జనవరి 9 :

కంబోడియా దక్షిణ వియత్నాం సరిహద్దును పర్యవేక్షించటంలో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం పాత్రను అధికతరం చేయాలన్న కంబోడియా ప్రతిపాదనను పరిశీలించడానికి తాము సిద్ధంగా వున్నామని అమెరికా నిన్న ప్రకటించింది.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని 1954 జనీవా మహాసభ ఏర్పాటు చేసింది. ఇందులో భారత్, కెనడా, పోలెండ్‌లకు సభ్యత్వం ఉన్నది.

...

కేంద్రఉద్యోగుల కోర్కెల దినం
ఈ నెల 19న ప్రదర్శన

హైదరాబాదు, జనవరి 9 : దేశంలోని 22 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 19న కోర్కెల దినం జరుపుతారని ... ఆంధ్రసర్కిల్ ఉపవార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి చెప్పారు.

ఈ సమావేశం నిన్న సాయంకాలం ఇక్కడ ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో జరిగింది.

వివిధ ప్రాంతాలలోని జీవన వ్యయ సూచికలను పరిశీలించి, అంగీకారయోగ్యమైన ప్రాతిపదికపై జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

పొరుగు రాష్ట్రాలకు ఆంధ్ర బియ్యం సప్లయి

బ్రహ్మానందరెడ్డి వివరణ: పూనాలో ఆంధ్ర సంఘం రజతోత్సవాలు ప్రారంభం

పూనా, జనవరి 9 :

దేశానికి 'అన్నపూర్ణ'గా గణుతికెక్కిన ఆంధ్రప్రదేశ్, దక్షిణాది రాష్ట్రాలకు, మహారాష్ట్రకు ఆహారధాన్యాలు సరఫరా చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు

...

మంగోలియాలో చైనా, రష్యాల "పోటీ"

బెర్లిన్, జనవరి 9 :

కమ్యూనిస్టు చైనా సిర్ణేతి మావోసేటుంగ్ ఔటర్ మంగోలియాను ఇన్నర్ మంగోలియాతో కలిపి వేయాలనే ఉద్దేశంతో "అఖండ మంగోలియా సంఘము"నే దానిని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

"ఉలాన్ బటోర్" ... పెకింగ్ చూపు ... దురాక్రమణ ధోరణి పై ఔటర్ మంగోలియా అప్పుడే ... తెలియజేసినట్లు తూర్పు బెర్లిన్‌లో గల ఔటర్ మంగోలియన్ వర్గాలు తెలియజేస్తున్నవి.

ఈ "అఖండ మంగోల్ సంఘం" యొక్క ప్రధాన కార్యాలయం ఇన్నర్ మంగోలియాలో ఉన్నదనీ, దానిలోని సభ్యులంతా స్వపక్షత్యాగులు దుర్మార్గులూ అయిన మంగోలులేనని తెలుస్తోంది.

ఇది యిలా ఉండగా ఔటర్ మంగోలియాలోనికి పెకింగ్ అక్రమ ప్రవేశకారులను విరివిగా చొరబెడుతున్నది.

వీరంతా బౌద్ధ సన్యాసుల రూపంలోను వ్యాపారుల వేషాల్లోను వస్తున్నారు.

వీరు ఔటర్ మంగోలియాలో దుశ్చర్యలకు పూనుకుంటున్నారు.

పెకింగ్ వేస్తున్న యీ "దుష్టకన్ను" దృష్ట్యా, వచ్చే వసంత కాలంలో ఒక రష్యా ప్రభుత్వ బృందం ఔటర్ మంగోలియాకు ... నాలను నడిపే శిక్షణ యిస్తున్నారట. దీనికితోడు ఔటర్‌మంగోలియాకు ఒకవిమాన రక్షణదళం ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా ఔటర్ మంగోలియాలో మూడు సైనిక విమానాశ్రయాలను కూడా నిర్మించుతున్నదని తెలుస్తోంది.

మద్రాసు, జనవరి 8 : జనవరి 12 వ తేదీన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజు యిక్కడ నుంచి విమానంలో ఢిల్లీకి వెళ్తారు.

'తాష్కెంట్ చర్చలు విఫలమైతే తప్పు అయూబ్ దీ, నాదీ'
రష్యన్లలోపంలేదని శాస్త్రి వివరణ

తాష్కెంట్, జనవరి 9 : తాష్కెంట్‌లోని ప్రాచ్య భాషా సంస్కృతుల అధ్యయన సంస్థను, మసీదును ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న సందర్శించారు.

శ్రీ శాస్త్రి ప్రాచ్య అధ్యయన సంస్థలో ప్రసంగిస్తూ అత్యంత కష్టం, క్లిష్టం అయిన కృషిని తాను, అయూబ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

తాష్కెంట్ చర్చలు ఒకవేళ విఫలమైతే రష్యన్లదేమీ తప్పులేదనీ, అయూబ్‌దీ, తనదీ దోషం కాగలదనీ శ్రీ శాస్త్రి అన్నారు.

... ఆ గ్రంథాలయంలో చూచారు. అవి చాలా అందంగా ఉన్నవని శ్రీ శాస్త్రి అన్నారు.

మధ్య ఆసియా, కజక్‌స్థాన్ ముస్లిం మండలి అధ్యక్షుడు ముఫ్తీ జియాఉద్దీన్ బాబాఖానొవ్‌ను శ్రీ శాస్త్రి నిన్న కలుసుకున్నారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

అన్ని మతాలు, తెగల వారంతా శాంతియుతంగా కలిసి జీవించక తప్పదని మనం గ్రహించాము. భారతదేశం వివిధ మత వర్గాల వారంతా శాంతియుతంగా జీవిస్తూ నవభారత నిర్మాణానికి కృషి చేస్తున్నందుకు మేము గర్విస్తున్నాము అని శ్రీ శాస్త్రి అన్నారు.

తాష్కెంట్ చర్చలు ఫల ప్రదం కావాలని ముఫ్తీ తమ శుభాకాంక్షలు తెలిపారు.

16వ శతాబ్దానికి చెందిన బారక్‌ఖాన్ సమాధిని కూడా శ్రీ శాస్త్రి సందర్శించారు. అక్కడి మసీదులో శుక్రవారం నాడు జరిగిన ప్రార్థనలకు పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ హాజరైనారు.

భారతదేశంలో 5 కోట్ల మంది ముస్లింలు ఉన్నారు. ఇదిగాక అల్ప సంఖ్యాక మత వర్గాల వారు కూడా పలువురు ఉన్నారు. అయితే వారందరూ ఒకే జాతికి చెందినవారు. భారత ఉపరాష్ట్రపతి ముస్లిం అనే విషయం గమనార్హమని శ్రీ శాస్త్రి వివరించారు.

ఉత్తరవియత్నాంపై బాంబుల ప్రయోగం
జనవరి 22 వరకు నిలపాలని అమెరికాకు జపాన్ విజ్ఞప్తి

టోక్యో, జనవరి 9 : ...

సర్వే ఆఫ్ ఇండియా

టోపో గ్రెయినింగ్ స్కూల్ "ఎ" (ప్లేన్ టాబులర్స్/ఎస్ సర్వే (డాఫ్ట్స్‌మన్) 18 మంది కావలెను. ఇందులో 7 ఖాళీలు షెడ్యూల్డు కులములకు మరియు 11 ఖాళీలు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు కేటాయించబడినవి. వయస్సు: తేది 1—1—1966 నాటికి 18 మరియు 30 యేండ్ల మధ్య ఉండవలెను. ఈ వయోపరిమితిని ప్రభుత్వము నుండి తొలగించబడిన ఉద్యోగులను, తేది 1—1—1964 న లేక ఆటుతర్వాత ఇండియాకు తూర్పు పాకిస్థాన్‌నుండి వలసవచ్చిన నిరుద్యోగులకును, నిరుద్యోగులైన స్వర్ణకారులకును [illegible] సడలింపులు చూపబడును. [illegible] ... DA-25 (100)/65

రేషనింగ్ అమలుకు ప్రజల సహకారం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

పూనా, జనవరి 8: "రేషనింగ్ అమలు జరగడానికి ఉత్పత్తిదారు, టోకారి, పంపిణీదారు, వాడకందారులు ఈ అందరి సహకారం కావాలి. ఉదా: ఆంధ్రలో ఒక పట్టణంలో జనాభా లెక్క ప్రకారం 1 లక్ష, రేషనింగ్ అవసరాలకు లెక్క చూస్తే 3 లక్షలు తేలింది. ఎవరికి వారు జాగ్రత్తగా ఉండాలనుకోవడమే దీనికి కారణం." అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: "ఈ ఏడాది కొన్ని ప్రాంతాలలో వర్షాలు కురవలేదు. కనుక ఆహారధాన్యాలకొరత మరీ తీవ్రంగా ఉండడం అతిశయోక్తిగా ఉంది. [illegible]"

"ఆంధ్రప్రదేశ్‌లో చిన్న చెరువుల క్రింద పరిపంట దెబ్బతిన్నది. నిరుడు ఆంధ్ర 48 లక్షల టన్నుల బియ్యం పండించగా, ఈ ఏడాది అందులో 2/3వంతు మాత్రమే.[illegible] లభించింది."

[illegible]

ఆంధ్ర విద్యార్థులకు వసతి గృహం

మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో

[illegible]

ఉత్తమనటుడుగా ఎన్. టి. రామారావు


1965 ఫిలిం క్లారిటీ ఫలితాలు

[illegible]

విజయవాడలో నేరాలు - శిక్షలు

[illegible] ... వారం రోజుల చొప్పున జైలు శిక్ష విధించారు.

ఒక బస్సు డ్రయివరు నిర్లక్ష్యంగా అతివేగంగా బస్సునడిపినందువల్ల అతనికి విజయవాడపట్టణ మొదటి తరగతి బెంచికోర్టు గౌరవ న్యాయాధిపతి శ్రీ గుడివాడ పేర్రాజు 300 రూపా [illegible]



నిరాశ్రయులకు ఆశ్రయాలు

[illegible]

మెట్ట తాలూకాలనుండి లెవీ పద్ధతిన ధాన్య సేకరణ

రద్దుచేయాలని నెల్లూరు జిల్లా పరిషత్ తీర్మానం

[illegible]

ఉద్యోగులు ఉద్యోగాలు

[illegible]

విజయవాడ రెండవ తరగతి బెంచికోర్టు గౌరవ అధ్యక్షులు శ్రీ ముమ్మనేని [illegible] 10 మందిరవుడీలకు రెండు వారాల నుంచినాలుగు వారాలవరకు జైలుశిక్ష, [illegible] వ్యభిచారిణులకు ఒక్కొక్కరికి 12 వారాల జైలుశిక్ష, 43 మంది జూదగాండ్రను, 16 మంది రవుడీలకు, రోడ్డు నిబంధనలను అతిక్రమించినందుకు 44 మందికి జరిమానాలేసి మొత్తము రు. 1648 లు వసూలుచేశారు.

అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ నరసింహులునాయుడు ఆధ్వర్యాన ఇన్‌స్పెక్టర్ శ్రీ సింగరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్స్ శ్రీయుతులు ఆర్.కె. విజయసింగ్, వి.వి. కృష్ణారావు సహాయంతో దాడులుచేసి ఈ నేరాలు కనిపెట్టారు.

కల్తీ నేరాలు

పాలు, పంచదార, కాఫీపొడులలో కల్తీచేసిన నేరానికి కృష్ణాజిల్లాలోని పటమటలంక, గొల్లపూడి, బొడ్డపాడు, విజయవాడకు చెందిన 5గురువ్యక్తులకు విజయవాడ ప్రిన్సిపల్ జిల్లా మునసబు మేజిస్ట్రేట్ శ్రీ కె. రాజశేఖరరెడ్డి ఒక్కొక్కరికి 50 రూపాయలనుంచి 200 రూపాయల దాకా జరిమానా విధించారు. ఆహార ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. హను. మంతరావు వీరిమీద చార్జీలు దాఖలుచేశారు.

• • •

నెల్లూరునుండి డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. ఆర్. పరమహంస నెల్లూరునుంచి బదిలీచేయబడి, బందరులో ఆర్. డి. ఓ.గా నియామకం అయ్యారు.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య

సానుభూతితో పరిశీలన : ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 8: [illegible] ... 93 గ్రామాలలో 40 వేల కుటుంబాలు, లక్షలకు మించి [illegible] ... తో ప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

పరిశ్రమలు - కార్మికుల భాగస్వామ్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 8 : "పరిశ్రమ నిర్వహణలో కార్మికుల భాగస్వామ్యం"పై [illegible]

[illegible] ... (బెంగుళూరు) [illegible] ... ఈ పదవి [illegible] మేయరు శ్రీమతి సరోజినీదేవిగారు ఈ పదవి యంతో [illegible] అభిలాషం.

—సుందరం)

పౌరసరఫరాల స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (హైదరాబాద్) శ్రీ కె. బాపురెడ్డి, సిటీ రేషనింగు (హైదరాబాద్) జాయింట్ అధికారిగా నియమితులయ్యారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.]
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.

మంగళవారం: జనవరి 11

హైదరాబాద్ - ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తిరంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 ప్రాంతీయ 7.30 త్యాగరాజ కీర్తనలు 7.45 భజనాల్ 8.15 సంకీర్తనం 8.30 త్యాగరాజ ఆరాధనోత్సవం.

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి

సా. 5.25 స్థానిక ప్రకటనలు 5.30 త్యాగరాజ ఉత్సవం 6.15 ప్రాంతీయ వార్తలు 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 దీక్ష 7.25 ప్రకటనలు 7.45 రేడియో నాటిక ప్రాయుటం 8.00 వీణ 8.45 వేణువు 9.30 వీణ 10.35 జనగణమన.

హైదరాబాద్ - బి

కడప 265.5 మీ
విశాఖపట్నం 322.6 మీ
సా. 5.30 నుండి రా. 9.30 వరకు

89.42 మీ

6.30 ఎ వరె 8.00 ఎ వరె 9.45 ఎ వరె

మ. 12.30 ఎ వరె 2.10 గానసుధ

సా. 5.25 ఎ వరె 7.15 ఎ వరె 8.00 త్యాగరాజ ఉత్సవం 9.30 త్యాగరాజ ఉత్సవం 10.35 జనగణమన.

11.45పాటశాలలకు 12.05 గానసుధ 12.15 వార్తలు—వ్యాఖ్యలు 21.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 5.45 పురాణ కాలక్షేపం 6.05 వాద్య బృందం 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.45 ఫిల్మ్ సంగీతం 8.00 ఉభయ కుశలోపరి 8.15 జాగో 8.45 వాద్య సంగీతం 9.30 త్యాగరాజ ఉత్సవం 10.35 జనగణమన.

మద్రాస్ - ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.05 త్యాగరాజు దివ్యనామకీర్తన 6.45 తుది స్వాతిగల్ 6.55 ఆరుళ్‌వాక్కు 7.00 తిరుప్పావై తిరువెంబావై 7.15 త. వా. 7.30 వింధలో మహానుభావులు 8.15 త్యాగరాజ ఆరాధనోత్సవము 11.00 వివిధ భారతి రిలే

మ. 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 పాటశాలలకు 1.00 స్త్రీలకు 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త. వా. 2.35 వాద్యకదంబం 3.00 త్యాగరాజ ఆరాధనోత్సవం.

సా. 6.05 ప్రాంతీయ సెయిదిగళ్ 6.20 మధురగీతం 6.40 నాటిక 7.00 చిత్రగానం 7.15 త. వా. 7.30 వ్యవసాయ దారులకు 8.00 త్యాగరాజ ఆరాధనోత్సవం 12.00 జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.35 ఎ వరె 6.45 ఎ వరె 7.15 మక్కళ్ 7.30 ఎ వరె

మ. 12.30 ఎ వరె 1.00 [illegible]

సా. 5.30 [illegible] 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 [illegible] 7.25 [illegible] 7.30 [illegible] 8.00 [illegible] 9.30 [illegible] 10.35 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తిరంజని 6.55 [illegible] 7.15 [illegible] 7.30 [illegible] 7.45 [illegible] 8.30 త్యాగరాజ ఉత్సవం

రాజధాని వార్తలు

బ్రహ్మ త్వం, ఆత్మ తత్త్వం

జగద్గురు శృంగేరి పీఠాధిపతుల ఉద్బోధ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 8 : [illegible]

వారు ఇలా అన్నారు : "ఆత్మతత్వాన్ని [illegible]"

[illegible]

హైదరాబాద్‌లో హోటల్‌పై అదాయపన్ను అధికారుల దాడి

[illegible]

నిజాం ఆస్తులపై పన్నుల బకాయిలు

నగర పాలకసంస్థకు రాబట్టలేని పరిస్థితి

హైదరాబాద్, జనవరి 9—నిజాం [illegible]

మార్చి టి.ఎస్.ఎల్.సి. పరీక్షలు

[illegible]

మంత్రుల పర్యటన

హైదరాబాద్, జనవరి 7: [illegible]

18, 19 తేదీలలో [illegible]

[illegible]

కార్మికులకు మంత్రి రాఘవులు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

[illegible] ... 1700 [illegible]

శ్రీ వి. పి. మీనన్ మృతికి అచ్చన్న సంతాపం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

[illegible]

హైదరాబాద్‌లో వృత్తిపన్ను వసూళ్లలో మాంద్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9—హైదరాబాద్ [illegible] ... 1965 [illegible] రూ. 8.47 లక్షల [illegible] రూ. 1.19 [illegible] రూ. 7.29 లక్షలు [illegible]

అంచనాల సంఘం పంచాయితీల పర్యటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9 : [illegible] ... 18 న తేదీ [illegible] ... 21 న [illegible] ... 22 న [illegible] ... 24 ఉదయం జరుగుతారు.

కృష్ణాజిల్లాలో రోడ్లనిర్మాణం, మరమ్మతులకు రు 45 లక్షలు

66-67 పరిషత్ బడ్జెట్ లో కేటాయింపు: బాలికలకు కొత్తగా 6 ఉన్నత పాఠశాలలు

(స్వంత విలేకరి) బందరు, జనవరి 8 :

కృష్ణాజిల్లాలో రోడ్ల నిర్వహణకు, ఉన్నతవిద్యకు, విద్యాలయాల భవనాల నిర్మాణాలకు, హెచ్చు మొత్తాలు కేటాయిస్తూ, కొత్తగా బాలికలకు 6 ఉన్నత పాఠశాలలు, 17 పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా మార్పుకు, చిన్ననీటివనరులకు రు. 9 లక్షలు, స్వర్ణకారులకు అప్పులకు రు. 2 లక్షలు, మంచి నీటి సరఫరా పథకాలకు రు. 6.50 లక్షలు కేటాయించారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ ఆర్.కె.ఆర్. గానెం సమర్పించిన 1965—66సవరించు బడ్జెటును 1966—67 బడ్జెటు అంచనాలను కృష్ణాజిల్లా పరిషత్ స్థాయీ సంఘం ఇటీవల జరిగిన సమావేశములో ఆమోదించింది.

బడ్జెటులోని వివరాలు (1966—67 సం. రాబడి మాత్రమే) సాధారణ ఖాతా రు.2161843ం ప్రారంభ నిల్వతో ప్రారంభింపబడుతుంది. ప్రాథమిక విద్య : రు. 4,83,991. ధర్మాదాయ ఖాతా : రు. 9,878, సాంఘిక సంక్షేమ ఖాతా : రు.5,35,557.మొత్తము రు.31,90,36

కాపిటల్ ఖాతాలో : ప్రాథమిక విద్య రు. 4,77,984 లు, రైల్ ఖాతా : రు.74,150లు,ధరావత్తులు : అడ్వాన్సు ఖాతా : రు. 4,50,824లు, కన్సాలిడేటెడ్ నిధి : రు. 4,692లు, లతో ప్రారంభమవుతాయి. మొత్తము రు. 8,47,996 లు.

సాధారణ ఖాతాకు రాబడులు : భూమిపన్ను రిజిస్ట్రేషన్ డ్యూటీ వగైరా రు. 13, 92,000, నిర్వాహణ : రు. 2,68,550 ...

పాటుపడుగా) గంపలగూడెంవరకు కంకర రోడ్డు. ఇందుకు ప్రభుత్వము ఇచ్చిన గ్రాంటు రు. 1,50,000 ఖర్చు చేయబడుతుందని చూపారు.

కోడూరునుండి హంసలదీవివరకు చేపల పరిశ్రమ అభివృద్ధికిగాను కంకర రోడ్ల నిర్మాణాలకు రు. 1,97,000లు (ఇదికూడా గ్రాంటు వచ్చినదే)

పరిషత్ సెకండరీ పాఠశాలలకు అదనపు భవనాల ఏర్పాటుకు రు. 5 లక్షలు, పరిషత్ కార్యదర్శి జీపుకు, చైర్మన్ వాను మరమ్మతుకు 1965—66లో కేటాయింపు రు. 20,580లు, 1966—67లో కేటాయింపు రు. 20,000 లు.

లోగడ జిల్లాబోర్డు రోడ్ల మరమ్మతులకుగాను 1965—66లో రు. 12 లక్షలు 1966—67లో రు. 11,33,480లు కేటాయించారు.

జిల్లాలో పెదపల్లి పాడైన రోడ్లకు (పన్ను గ్రాంటు) రు. 10,75,000లు మంజూరు అయినది.



సహకార రైస్ మిల్లులు

వైరా, మధిరలలో : చెన్నారెడ్డిచే శంకుస్థాపన

ఖమ్మం, జనవరి 7 : ఈ జిల్లాలోని వైరాలోను, మధిరలోను నిర్మించదలచిన సహకార రైస్‌మిల్లులకు రాష్ట్ర ఆర్థిక పారిశ్రామికశాఖల మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు. ఒక్కొక్క మిల్లు నెలకొల్పేందుకు రు. 150 వేలు ఖర్చు అవుతుంది.

మధిర తాలూకా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ ఎ.వి. ఆంజనేయశాస్త్రి, పంచాయతీ బోర్డుల అధ్యక్షులు మంత్రికి స్వాగతం ఇచ్చారు.

శ్రీ చెన్నారెడ్డి ఇటీవల ఖమ్మంజిల్లాలో పర్యటించారు. ఈయనకు ఖమ్మంలో శాసన సభ్యులు శ్రీ జె. వెంకటరావు, ...

రాష్ట్ర వార్తలు

సంక్రాంతి, రంజాన్‌లకు పంచదార, గోధుమ

కృష్ణాజిల్లాలో అదనపు కోటాల విడుదల

(స్వకీయ విలేఖరి)

బందరు, జనవరి 7 : సంక్రాంతి, రంజాను పండుగలకుగాను, కృష్ణాజిల్లాలో గోధుమలు, శనగపప్పు, పంచదార అదనపు కోటాలు కేటాయించటం జరిగినట్లు జిల్లా సప్లయిల ఆఫీసరు శ్రీ ఎన్. బాలాజీసింగ్ చెప్పారు.

లోగడ విడుదలచేసిన 1310 క్వింటాల్స్ తోడు ఇప్పుడు అదనంగా 1530 క్వింటాల్స్ శనగపప్పు, 395 టన్నుల గోధుమలు, 770 టన్నుల పంచదారను విడుదలచేస్తూ ఉత్తరులు జారీచేయబడ్డాయి.

ఇండియన్ రూరల్ లేబర్ యూనియన్

కృష్ణాజిల్లా శాఖ కార్యదర్శి నియామకం

గుంటూరు, జనవరి 7: ఇండియన్ రూరల్ లేబర్ యూనియన్ కృష్ణాజిల్లా శాఖ కార్యదర్శిగ శాసనసభ్యులు శ్రీ పి. లక్ష్మణరావు నియమింపబడ్డారు. ఆంధ్ర ప్రదేశ్ శాఖ కార్యదర్శి శ్రీ జియ్యర్‌దాసు ఈ నియామకం చేశారు. త్వరలోనే గుంటూరు ఉభయగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల శాఖలకు కూడా నియామకాలు జరుగుతాయని శ్రీ దాసు ప్రకటించారు.

అఖిల భారత స్థాయిలో వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం ...

తెనాలి రోటరీ క్లబ్బు

పెడనలో బియ్యం పట్టివేత

రైల్వే వాగన్లలో బొగ్గు అపహరణ

పోలీసు అధికారుల దర్యాప్తు

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల అమలుకు విద్యుత్ కొరత

అనంతపురం జిల్లా అంటా రేషనింగ్ దుకాణాల ఏర్పాటు

ఎ. సి. హామీ

శ్రీపాద కృష్ణమూర్తి మృతి

రు. 7 లక్షలకుపైగా లోటు

బ్లీడింగ్ మద్రాస్

రాష్ట్ర చేనేత వారికి కలిగించిన సమస్యలు

విజయవాడ, జనవరి 8 : సిల్కులో వున్న "బ్లీడింగ్ మద్రాస్" వస్త్రాలకు ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ఠ ధరల ప్రకారం ఎగుమతులు వస్తు కొనాలని, ఈ రకం వస్త్రాలఎగుమతికి అవకాశాలను ప్రత్యేకప్రతినిధివర్గం ద్వారా పరిశీలింపజేయాలని మొన్న ఇక్కడ జరిగిన బ్లీడింగ్ మద్రాస్ వస్త్రాల ఉత్పత్తి దారుల మహాసభలో విజ్ఞప్తులు జరిగాయి.

ఆంధ్ర దేశ్ చేనేత కాంగ్రెస్ అధ్వర్యాన ...

** దినఫలం **

నాటి నక్షత్రాలు: జనవరి 10 సోమవారం రాత్రి 8.54 గంటలవరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది నక్షత్రం మంచిదికాదు. 11 మంగళవారం సాయంత్రం 6.4 గంటల వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు సాయంత్రం 4.44 గంటలవరకు నక్షత్రం మంచిదికాదు తరువాత మంచిది. ...

10 1-1966 సోమవారం

(శక సం. 1887 పౌషమాసం 20

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలకు అనువైన పంపకాలు జరుగుతాయి. అనుకూలవార్తలు ...

వృషభం

మిథునం

కర్కాటకం

సింహం

కన్య

తుల

వృశ్చికం

ధనుస్సు

మకరం

కుంభం

మీనం

— మహేష్

ధరలపై అదుపునకు వర్తకుల మధ్య పోటీ

మదనపల్లె సభలో శ్రీ రంగా సూచనలు: రైతులకు ప్రోత్సాహం లేదని విమర్శ

మదనపల్లె, జనవరి 8: వర్తకుల మధ్య పోటీ వ్యాపారం ఉన్నప్పుడే ధరలను అదుపులో పెట్టడానికి వీలవుతుందని అఖిలభారత స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా సూచించారు.

మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ పంటలు పండించి అన్నం పెట్టే రైతులకు ప్రోత్సాహం, రక్షణ భద్రత లేవని శ్రీ రంగా విమర్శించారు.

ఆయన తమ ప్రసంగంలో యింకా ఇలా అన్నారు: "ఎక్కడ చూచినా దేశ సమస్యలు పట్టించుకోవడంలేదు. తిండికి మాకలు లేవు. ఏమ్తులు పడుతున్నాము. ధరలు పెరిగి పోతున్నవి. కొనడానికి శక్తి లేదు, పనులులేవు. ఈ మధ్యనే యీ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించారు. శాసన సభలోను, జిల్లాల్లోను ప్రతిపక్ష సభ్యులు చేసిన విజ్ఞప్తులు, విన్నపములు ఫలితమేమి? సహకారం యివ్వాలంటున్నారు. రైతులకు ప్రోత్సాహం, భద్రత, రక్షణ ఉన్నట్లయితే దేశంలో ఆహార కొరత ఏర్పడేనా? కంట్రోళ్ల ఫలితంగా బ్లాక్ మార్కెట్ పెరగడం జరిగింది. పన్నులు తగ్గించాలి. శిస్తు రెమిషన్ ఇవ్వాలని, రైతులకు ఋణాలు యివ్వాలని, పేదలకు పనులు కల్పించడానికి మైనర్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలని అన్నాము.

దేశం మొత్తం మీద ఆహార ధాన్యాల రవాణాపై ఆంక్షలు విధించిన ఫలితంగా నిత్యావసరాలకు ధాన్యం కూడా తీసుకొని పోలేక ప్రజలు బాధపడుతున్నారు. లారీలపై జరుగుతున్న దొంగ రవాణాలను అరికట్టలేక పూరుకుంటున్నారు.

"తాష్కెంట్‌లో జరిగే సంప్రదింపులు జయప్రదం ఆయినా కాకపోయినా ముందున్న చైనా ఉపద్రవాన్ని మరువరాదు." సభకు శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ ప్రభాకరగుప్త నాయకులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎం. జయరాంరెడ్డి ఆహార ధాన్యాల సరఫరా విషయంలో ప్రభుత్వ వైఖరిని ఖండించారు.

జిల్లా స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. వి. పెద్దయ్యమూర్తి మాట్లాడుతూ రైతులకు ప్రోత్సాహం లేకపోవడం దురదృష్టకరమన్నారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు లోటకొండ రంగారెడ్డి, సికిందర్ సాహెబ్, వి. రెడ్డి శేఖరరెడ్డి, వెంకట్రామసెట్టి, సుబ్రహ్మణ్యంసెట్టి, బి. మునిరెడ్డి గార్లు పాల్గొన్నారు. శ్రీ గుప్త వందన సమర్పణ చేశారు.

హరిజన సభ

చంద్రగిరి పంచాయతీ సమితికి చెందిన రంగంపేట పుల్లయ్యగారి పల్లెలో జరిగిన హరిజన సభలో మాట్లాడుతూ హరిజనులలో ఉండే వర్గభేదాలు పోలేదన్నారు. హరిజనేతరులలోనే ఆచార వర్గ భేదాలు పోవాలని విజ్ఞప్తి చేశారు. సభకు శ్రీ యన్. నాగులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పాపయ్య, ఎర్రయ్య, గురవయ్య, సుబ్బరామయ్య, రామానాయుడు, సంపత్‌గార్లు పాల్గొన్న ఈ సభలో శ్రీ ఎం. జయరామయ్య కూడా మాట్లాడారు. హరిజనాభివృద్ధికి హరిజన జ్ఞానోదయ సంఘాల ఏర్పాటుకు జిల్లాల్లో ప్రచారం చేయడానికి తీర్మానించారు.

—:o:—

బ్రిటన్ చే భారత్ కు భారీ ఆహార సాయం

ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు లండన్‌లో ప్రకటన

లండన్, జనవరి 8: ప్రస్తుత ఆహార క్లిష్టపరిస్థితిలో భారతదేశానికి చేతనయినంత సహాయం చేయాలని బ్రిటన్ ఉత్సుకతతో వున్నదని కామన్వెల్త్ సంబంధాలశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

ఈ విషయం బ్రిటిష్ ప్రభుత్వంలోని ఆయా శాఖల మంత్రులు అధికారుల పరిశీలనలో వున్నది. కొద్దిరోజుల్లో ఒకనిర్ణయం జరుగగలదు. 1965 సంవత్సరంలో వర్షాలు సరిగా కురవనందుచేత భారతదేశంలో ఏర్పడిన తీవ్రస్థితి గురించి కామన్వెల్తు శాఖామంత్రి ఆందోళనపడుతున్నట్లు యీ ప్రకటనలో తెలియజేశారు.

—:o:—

ఇతర దేశాలకు అమెరికా సహాయం

పెరిగే సూచనలు తక్కువ

న్యూఢిల్లీ, జనవరి 9: అమెరికా సహాయం పొందుతున్న దేశాలకు యీ ఏడాది యింకా యెక్కువ సహాయం పొందడానికి అవకాశాలు ప్రోత్సాహకరంగా లేవని, ఒక ప్రఖ్యాత అమెరికన్ అర్థికవేత్త డా. మాక్సు యఫ్. మిల్లికాన్ చెప్పారు.

మాస్సాచుసెట్స్ అంతర్జాతీయ వ్యవహారాల పరిశోధనం సంస్థ అధికారి అయిన శ్రీ మాక్స్ అందుకు కారణాలు వివరిస్తూ అమెరికా అర్థిక స్థితి ప్రస్తుతానికి ఒక పరిపూర్ణ స్థాయికి చేరుకున్నదని ఆయన అన్నారు.

మరొక కారణం ఇప్పుడు అమెరికా వియత్నాం రంగంలో చేస్తున్న శాంతి కృషికి అటువైపునించి సరియైన దోహదం రాని పక్షంలో అమెరికా రక్షణ వ్యయం పెరగడం తప్పదు.

అర్థిక ప్రణాళికలపై రెండు రోజుల పాటు యిక్కడ నిన్నా మొన్నా జరిగిన సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ మాక్స్ పై విషయాలు వివరించారు.

అమెరికా సహాయం చేయడానికి గల కారణాలను వివరిస్తూ యిదొక కొత్త విదేశ విధాన పరికరమని శ్రీ మాక్స్ పేర్కొన్నారు.

ఉదాహరణకు తూర్పు యూరోపు దేశాలలో పోలండ్, యుగొస్లావియాలకు యిచ్చే సహాయం వాటిని రష్యాపై ఆధారపడే అవసరం నుంచి తప్పించాలనే.

అలాగే వెనుకటికి వలస సామ్రాజ్యాలైన దేశాలకు యిచ్చే సహాయం అక్కడి సాంఘిక సాంస్కృతికి ఆర్థిక ప్రగతికి దోహదంగా ఉంటున్నది అని ఆయన అన్నారు.

1947 నుంచి అమెరికా సహాయ విధానాన్ని ఆయన ఒకసారి సింహావలోకనంచేశారు.

సహాయమనేది క్రమేపీ బహుముఖంగా అందేటట్లుగా చూడాలని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రణాళిక సంఘం ఆర్థిక సలహాదారు డా. కె. యస్. కృష్ణస్వామి "సహాయం అందజేసే దేశానికి అందుకునే దేశానికి మధ్య అవగాహన ఉండాలి" అన్నారు.

—:o:—

స్కూళ్ళలో యోగాసనాల శిక్షణ ఆవశ్యకత

శ్రీ యశ్వంతసిన్హా విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 8: పాఠశాలలో విద్యార్థుల దేహదార్ఢ్యం పెంపుదలకు ఇచ్చే వ్యాయామ శిక్షణలో యోగాసనాలకు ప్రాధాన్యం ఇవ్వటం అత్యావశ్యకమని కేంద్ర విద్యాశాఖకు తాము లేఖ వ్రాశామని వ్యాయామ శిక్షణ సిలబస్‌లో ఈ అంశాన్ని చేర్చవలెనని కేంద్ర విద్యాశాఖ తమకు సమాధానం వ్రాశారని, తదనుగుణంగా ఆదేశాలు జారీ అయినవని ఈ విషయాన్ని విరివిగా వ్యాప్తిలోకి తెచ్చి విద్యా సంస్థలన్నిటిలో యోగాసన శిక్షణ ఇవ్వాలని యోగాసన రత్న శ్రీ యశ్వంతసిన్హా విజ్ఞప్తి చేస్తున్నారు.

దివ్య జీవన సంఘం సికింద్రాబాద్ శాఖ కార్యదర్శి అయిన యశ్వంతసిన్హా ఇక్కడ జరుగుతున్న సభలో పాల్గొనే నిమిత్తం ఇక్కడికి వచ్చారు.

శ్రీ సిన్హా అర్ధ శతాబ్దం పైగా యోగాసన వ్యాప్తికి తమ జీవితాన్ని అంకితం చేసి దేశమంతటా పర్యటించారు. 1430 మైళ్ళ దూర పాదయాత్ర చేసి హిమాలయాలలోని కేథరనాథ్ అమరనాథ్ గంగోత్రి, పశుపతినాథ్, మానససరోవర్ తదితర పుణ్య క్షేత్రాలన్నిటినీ సందర్శించి అపురూపమైన పెక్కు వస్తువులు సేకరించారు.

—:o:—

కలకత్తా, జనవరి 8: భారత దేశంలో నివసిస్తున్న పాక్ జాతీయులు, పాకిస్తాన్‌లో నివసిస్తున్న భారత జాతీయులు తమ తమ దేశాలకు వెళ్ళిపోయేందుకు వీలుగా గత డిసెంబరు 18వ తేదీనుండి 24 వరకూ జిల్లాలో తెరిచివుంచబడిన హరిదాస్ పూరు స్థావరాన్నిపేటి రాత్రి మూసివేసినట్లు అధికారికంగా తెలుస్తున్నది.

గత 13 రోజులనుండి తూర్పు బెంగాలులోని అనేక మంది పాకిస్తానీయులు తమ దేశానికి వెళ్ళిపోయినట్లు అధికారప్రతినిధి తెలియజేశారు.



న్యూయార్క్‌లో క్రిస్మస్ పండుగ రోజున నాలుగేళ్ల నీగ్రో బాలుడు బాబ్ జాన్సన్‌ను ఎత్తుకొనివున్న జాక్వెలిన్ (స్వర్గీయ కెన్నెడీ సతి).

రాష్ట్రాలలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖలు

అఖిలభారత సచేతక్‌ల మహాసభ సిఫార్సు

బెంగుళూరు, జనవరి 8:

ప్రతి రాష్ట్రంలోనూ మంత్రుల అధ్వర్యంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ నెలకొల్పాలనీ, అందువల్ల శాసన సభలు సౌలభ్యంతో పనిచేయటానికి ఎంతో సహాయం చేకూరగలదనీ, అఖిల భారత సచేతక్‌ల మహాసభ నిన్న సిఫార్సు చేసింది.

పార్లమెంటరీ యంత్రాంగాన్ని సమర్థంగా, శక్తివంతంగా చేయటంలో సచేతక్‌ల పాత్ర ప్రాధాన్యాన్ని పేర్కొంటూ, కేంద్రంలో వలెనే, రాష్ట్రాలలోకూడా ముఖ్య సచేతక్‌లకు మంత్రిస్థాయి ఇవ్వాలని మహాసభ సిఫార్సు చేసింది.

మహాసభ ఇంకా ఈ క్రింది సిఫార్సులు చేసింది:

కేంద్రంలో ఉన్న ఉప ముఖ్య సచేతక్‌లకు ఉపమంత్రుల స్థాయి, ప్రాంతీయ సచేతక్‌లకు పార్లమెంటరీ కార్యదర్శుల స్థాయి ఇవ్వాలి. రాష్ట్రాలలోని ఉప సచేతక్‌లకు, ఉపమంత్రుల స్థాయిగాని, కనీసం పార్లమెంటరీ కార్యదర్శుల స్థాయిగాని ఇవ్వాలి.

ఎగువ సభలలో, అందరికన్నా సీనియర్ అయిన సచేతక్‌కు ఉపముఖ్య సచేతక్ స్థాయి ఇవ్వాలి.

చర్చలకు తగిన వాతావరణాన్ని కల్పించేందుకు, సభలోని చర్చనీయాంశాలు సమర్థంగా చర్చింపబడేందుకూ, పార్లమెంటులోను రాష్ట్రశాసన సభలలోనూ ఉన్న సచేతక్‌లు, సభ జరుగుతున్నంత కాలములో వారానికొకసారి వివిధ సమస్యలపై చర్చలకు సమావేశం కావాలి.

సభ్యుల ప్రత్యేక ప్రావీణ్యతను అభివృద్ధి చేసేందుకు, కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పద్ధతిలో, రాష్ట్రాలలోకూడా ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘాలను ఏర్పాటుచేయాలి. సాధ్యమైనంతవరకూ ఆ సంఘాలతో ఆయా రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులకు కూడా సంబంధం ఉండాలి. ఈ సంఘాల సమావేశాలుకూడా, కేంద్రంలోవలెనే, సభ సమావేశ కాలంలోనే జరగటం మంచిది.

శాసనసభల గ్రంథాలయాలను మరింత పటిష్టంచేసి, సభ్యుల అర్హతలు, గత చరిత్ర, అనుభవము, ప్రత్యేక ప్రావీణ్యతగల శాఖ విషయం, వృత్తి మొదలైన సవాటితోకూడిన ఇండెక్స్ కార్డులను ఎప్పటికప్పుడు తాజాగా తయారు చేసి ఉంచాలి. సభా కార్యకలాపాల్లో యువకులూ, కొత్తగా వచ్చిన వారూ అయిన సభ్యులకు ఆసక్తి కలిగించేందుకు, పార్లమెంటుకు, ఇతర రాష్ట్రాల శాసన సభలకు సభ్యుల అధ్యయన యాత్రలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం ఏర్పాటుచేసిన వివిధ సంఘాలలో పార్లమెంటుకు, రాష్ట్ర శాసన సభలకు ఇతోధిక సాన్నిహిత్యం ఉండాలి.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆ సంఘాలలో, ప్రతిపక్షాలకుకూడా తగిన ప్రాతినిధ్యం ఉండాలి.

సభాధ్యక్షులపై అనవసర విమర్శలు వెలువడకుండా నివారించేందుకు, వివిధ సంఘాలలో సభ్యులను నియమించే బాధ్యత సభాధ్యక్షులపైగాక, ప్రభుత్వంపైనే ఉండాలి.

ఇతర దేశాలలోని సచేతక్‌ల సంస్థలు సాగిస్తున్న, శాసనసభలకు, సంక్షేమానికి సంబంధించిన కార్యకలాపాలను అధ్యయనం చేసేందుకు, కేంద్రప్రభుత్వం విదేశాలకు అధ్యయన యాత్రలు ఏర్పాటుచేయాలి. అలా వెళ్లేవారిలో పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులతోపాటు సచేతక్‌లుకూడా ఉండాలి.

ముఖ్యమైన విషయంలో ప్రభుత్వానికీ, ప్రతిపక్షాల మధ్య సంప్రదింపులు జరిగే ఆరోగ్యకరమైన సంప్రదాయాన్ని నెలకొల్పటం వాంఛనీయం. ఇందువల్ల శాసనసభల్లోని వివిధ పక్షాలమధ్య స్నేహిత సహకారానికి అవసరమైన వాతావరణం ఏర్పడగలదు.

సభలలో మంత్రులుయిచ్చే హామీలను వాగ్దానాలను నూక్ష్మపరిశీలన జరిపేందుకు ఒక సంఘాన్ని నియమించాలి. ఆ హామీలు, వాగ్దానాలు ఎంతవరకూ అమలు జరిగాయో, ఆ అమలు అందుకు అవసరమైన కాలపరిమితి, లోపే జరిగిందోలేదో ఆ సంఘం నివేదిక సమర్పించాలి. సంఘాలు, వివిధ ప్రభుత్వశాఖలు, శాసనసభ సచివాలయాలు కొనసాగించిన కార్యకలాపాలను సమన్వయపరిచే అధికారం పార్లమెంటరీ వ్యవహారాలశాఖకు యివ్వాలి.

మంత్రులు, వివిధ శాఖాధిపతులు, తమకు వచ్చిన లేఖలు, ఫిర్యాదులపట్ల సకాలంలో శ్రద్ధవహించకపోవటంవల్లనే, శాసనసభలలో గలభాలు జరుగుతున్నాయనీ, ప్రతిపక్ష నాయకులతోను, వివిధపక్షాల సచేతక్‌లతోను ఈ గలభాల విషయమై ముఖ్యమంత్రులు చర్చించాలనీ, మహాసభ సూచించింది.

వెంటనే తేల్చవలసిన ఆవశ్యకతవున్న విషయాలలో సభ్యులు వేరుగా, అందుకు సంబంధించిన మంత్రులతోనూ, ఉపమంత్రులతోనూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని సమావేశం అంగీకరించింది.

సభలో లేని ప్రభుత్వోద్యోగి గురించి అవమానకరమైన వ్యాఖ్యానంగలవైన ప్రకటనలుచేయరాదని, తనవద్దవున్న సమాచారం నిజానిజాలను తేల్చుకోకుండానే విమర్శ చేయాలని మహాసభ అభిప్రాయపడింది.

లాగోస్ కామన్వెల్త్ సభలో విల్సన్ పై ఆఫ్రికా రాజ్యాల ఒత్తిడి

రొడీషియాలో బలప్రయోగానికి బ్రిటన్ నిరాకరించే సూచన

లండన్, జనవరి 8: రొడీషియా శ్వేత జాతి ప్రభుత్వంపై బలప్రయోగం జరుపవలసిందని, ఆఫ్రికారాజ్యాలు లాగోస్‌లో ఈ నెల 11 నుంచి జరిగే కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో కోరే పక్షంలో బ్రిటన్ వ్యతిరేకించగలదని అధికారవర్గాలవారు పేర్కొన్నారు.

లాగోస్‌లో జరిగే ఈ సమావేశానికి బ్రిటిష్ ప్రధాని హాజరవుతారని అధికార ప్రకటన జారీ అయినది. రొడీషియాపై బలప్రయోగం జరపవలసిందిగా బ్రిటన్‌పై ఒత్తిడిచేయటానికి లాగోస్ సమావేశాన్ని ఆవకాశంగా పెక్కు ఆఫ్రికాదేశాలు ఉపయోగించుకోగలవని అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

రొడీషియాపై విధించిన ఆర్థిక ఆంక్షల వల్ల కలిగిన ఫలితాలపై లాగోస్ సమావేశంలో బ్రిటిష్ ప్రధాని విల్సన్ కామన్వెల్తు శాఖ మంత్రి శ్రీ బాటమ్‌లీ నివేదికను సమర్పిస్తారు.

ఈ ఆంక్షలవల్ల ఇప్పటికే కొంత ఫలితం చేకూరిందనీ, మరికొన్ని నెలల్లో రొడీషియా, ఆర్థిక వ్యవస్థ స్తంభించగలదనీ, తప్పనిసరిగా స్మిత్ ప్రభుత్వం పతనం కాగలదని బ్రిటిష్ ప్రధానికి సన్నిహితులైన వర్గాలవారు పేర్కొంటున్నారు. రొడీషియా ప్రభుత్వాన్ని తొలగించటానికి గడువు నిర్ణయించాలని ఆఫ్రికా రాజ్యాలు కోరే పక్షంలో బ్రిటన్ నిరాకరించగలదని వారు పేర్కొన్నారు.

అయితే ఈ సమావేశంలో బ్రిటిష్ ప్రధాని తీవ్ర విమర్శకు గురికావలసి ఉంటుంది.

సమావేశం ఏర్పాటుచేస్తున్న నైజీరియా, ఘన, బ్రిటన్, కెనడా, పాకిస్తాన్, గాంబియా, సియెరాలియోన్, సైప్రస్, మాల్టా, జమైకా, ఉగాండా పాల్గొంటాయి.

నమురు సరఫరా నిలిపివేతవల్ల రొడీషియాలో పరిస్థితి విషమిస్తున్నది.

కారులున్నవారికి వారానికి రెండు గాలన్ల వంతున పెట్రోల్ రేషన్ ఏర్పాటుచేశారు. విమానాలకుకూడా చమురు సరఫరాలు తగ్గించారు.

రొడీషియా గవర్నర్ సాంప్రియ్స్‌ను అధికార నివాసంలో ఉంటున్నందుకు నెలకు 250 పౌండ్ల అద్దె చెల్లించవలసిందని ప్రధాని స్మిత్ కోరారు. దీనిలో మరో సమస్య ఏర్పడుతుంది.

—

రక్షణ ఉత్పత్తిశాఖమంత్రి

హైదరాబాదు, జనవరి 9: రక్షణ ఉత్పత్తిశాఖమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ యీ నెల 13 వ తేదీన ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడికి వచ్చి, మరునాడు బెంగుళూరు వెడతారు. బెంగుళూరునుంచి ఆయనతిరిగి 18 వ తేదీన వచ్చి అదే రోజున ఢిల్లీకి బయలుదేరుతారు.

తాష్కెంట్ లో పాక్ కాఠిన్యం

విల్సన్ లేఖల ప్రకటన కూడా కారణమని పరిశీలకుల వ్యాఖ్య

తాష్కెంట్, జనవరి 8: ఇండియా భారత్—పాక్ సంఘర్షణ పట్ల బ్రిటిష్ వైఖరిని వివరిస్తూ ప్రధాని విల్సన్, షాస్త్రి నోయల్—బేకర్‌కు వ్రాసిన లేఖను రెండు రోజుల క్రితం ప్రకటించటం వల్ల తాష్కెంట్ చర్చలలో పాకిస్తాన్‌కు బిగుసుకుని వైఖరిని అవలంబించటానికి ప్రోత్సాహం చేకూరిందని పరిశీలకులు భావిస్తున్నారు.

విల్సన్—నోయల్—బేకర్ ఉత్తర ప్రత్యుత్తరాలను సరిగా తాష్కెంట్ చర్చల సమయంలో ప్రకటించటం పాక్ ప్రతినిధి వర్గానికి చెందిన తీవ్రవాద వర్గానికి బలం చేకూరిందని పరిశీలకులు పేర్కొంటున్నారు.

—:o:—

పాక్ విలేఖరి వక్ర భాష్యానికి సమాధానం

తాష్కెంట్, జనవరి 8: పాకిస్తాన్ ప్రజలు బాబర్‌సంతతివారని, బాబర్ సమర్‌ఖండ్‌కు చెందినవాడగుటవల్ల, పాకిస్తాన్ ఉజ్బెకిస్తాన్ ప్రజలు ఏక కుటుంబానికి చెందినవారని పాకిస్తాన్ పత్రికా విలేఖరి ఒకరు యిక్కడ అభివర్ణించారు.

తాష్కెంట్ మేయరు చేసిన విందులో పాక్ విలేఖరి పై విధంగా వ్యాఖ్యానించగా సోవియట్ విలేఖరి ఇలా సమాధాన మిచ్చారు. బాబర్ పాకిస్తాన్‌ను సృష్టించలేదు. ఆయన భారత్ ఐక్యతకు కృషి చేశారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పాకిస్తాన్‌ను సృష్టించారు. పోరాటానికిగాక, సమైక్యతాసాధనకు పాకిస్తాన్ నాయకులు భారత నాయకులతో చర్చలు జరపడం అవసరమనడానికి ఇది మరొక కారణం అని సోవియట్ విలేఖరి అన్నారు.

—:o:—

సైనిక దినోత్సవ కవాతు ప్రదర్శన

ఢిల్లీ లో జనవరి 15 న ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 8: జనవరి 15వ తేదీన సైనిక దినోత్సవ కవాతు ప్రదర్శన ఇక్కడ జరుగుతుంది.

పదాతిదళ ప్రధానాధిపతి జనరల్ జె.ఎన్. చౌదరి ఈ కవాతు ప్రదర్శనలో వందనస్వీకారం చేస్తారు. ఈ ప్రదర్శనలో సేనా పతాకాన్ని, విశిష్ట సేవా మూడవ తరగతి పతాకాన్ని జనరల్ చౌదరి 35 మందికి బహూకరిస్తారు.

దేశంలోని వివిధ రెజిమెంట్లకు చెందిన 2500 మంది సైనికులు ఈ కవాతు ప్రదర్శనలో పాల్గొంటారు. ఢిల్లీ, రాజస్థాన్, ప్రాంతీయ సేనాపతి ఈ కవాతు ప్రదర్శనకు అధ్వర్యం వహిస్తారు.

భారత సైనిక చరిత్రలో జనవరి 15కు ప్రత్యేకత ఉన్నది. 1949 సంవత్సరంలో ఈ రోజుననే భారత సర్వసేనాపతిగా తొలిసారిగా భారతీయుడిని నియమించారు.

తాయ్, కంబోడియాల మధ్య యుద్ధ విస్తరణ

కౌలాలంపూర్, జనవరి 8:

కమ్యూనిస్టు ఉత్తర వియత్నాం దళాలు వాడుకుంటున్న కంబోడియా సరిహద్దు ప్రాంతాలపై బాంబులు వేయుమని, థాయిలాండ్ విదేశాంగ మంత్రి ఆదేశాలు ఇవ్వడంతో ఈ యుద్ధం యింకా విస్తరించగలదనే భయం కూడా అధికమయింది.

కంబోడియా రేడియో కథనం ప్రకారం, తాజాగా థాయిలాండ్ కంబోడియా సరిహద్దులలోపలగల ఒక చోకపై చేసిన దాడిలో 200 మంది థాయిసైనికులు పాల్గొన్నారు.

కంబోడియా, తన ప్రాంతాలను ఉత్తర వియత్నాం సేనలు వాడుకునేటందుకు అనుమతిస్తున్నదని థాయిలాండ్ విదేశాంగమంత్రి శ్రీ థానాట్ ఖోమన్ అన్నారు.

కంబోడియా ప్రాంతాలలోనూ కూడా కొన్ని సందర్భాలలో గెరిల్లాలకై అన్వేషించవచ్చునని ఆదేశాలు అమెరికన్ సేనాధిపతులకు వున్నాయి.

గత 2 మాసాలనుండి కంబోడియా, థాయిలాండ్‌ల మధ్య చాలా ఘర్షణలు జరిగాయి.

భారత్ కు చైనా తీవ్ర హెచ్చరిక

తాష్కెంట్ చర్చల విచ్ఛిత్తికే ఎత్తు: భారత్ ప్రతినిధి శ్రీ ఝా వెల్లడి

తాష్కెంట్, జనవరి 8: తీవ్ర పరిణామాలు ఏర్పడగలవని హెచ్చరిస్తూ ఘాటైన పద జాలంతో చైనానుంచి భారత్ కు ఒక పత్రం అందినదని, చైనా ఈ సమయంలో ఆ పత్రం పంపడం చాల విచిత్రంగా ఉందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా నేడిక్కడ తెలియజేశారు.

ఈ పత్రంలో "త్రీ ముఖం" చేపుతున్నదో, లేదో తనకు తెలియదని తానింకా పూర్తిపాఠం చూడలేదని, ఇది ఎప్పుడు అందినదీ, ప్రత్యేకంగా తాష్కెంట్ చర్చలను గురించి ఇది ఉద్దేశించబడిందా అన్న విషయం తనకు తెలియదు — అని ఆయన పత్రికా విలేఖరులకు చెప్పారు.



ఎరువుల కొనుగోలుకు రు. 23.8 కోట్ల భారతకు అమెరికా ఋణ మిచ్చేందుకు కుదిరిన ఒప్పందంలో ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ భూతలింగం (ఎడమవైపు) అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ డా. జాన్ పి. లూయిస్ సంతకాలు చేస్తున్నప్పటి చిత్రం.

సింహళ మంతటా అత్యవసర పరిస్థితి

ప్రభుత్వ ప్రకటన: తమిళ భాష వ్యతిరేకోద్యమం అల్లర్ల ఫలితం

కొలంబో, జనవరి 8: సింహళం అంతటా అత్యవసర పరిస్థితి నెలకొల్పినట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది. పత్రికా వార్తలపై సెన్సార్ షిప్ విధించింది.

ప్రభుత్వం రూపొందించిన తమిళ భాషా నిబంధనలకు వ్యతిరేకంగా నగరంలో ప్రదర్శనల సందర్భంలో జరిగిన కల్లోల సంఘటనలను పురస్కరించుకొని కొలంబో నగరంలో రాత్రి 9 గంటలనుండి, ఉదయం 4 గంటలవరకు కర్ఫ్యూ విధించారు. నేడు జరిగిన సంఘటనలతో ఒకవ్యక్తి చనిపోయినట్లు సమాచారం.

నగరంలో శాంతి భద్రతలు పరిరక్షించే నిమిత్తం సైనిక దళాలను పిలిపించారు.

కామరాజ్ పథకం కొంతవరకు విఫలం

మొరార్జీ అభిప్రాయం

ఒంగోల్, జనవరి 8—కామరాజ్ పథకం కొంతవరకు విఫలమైందని కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ చెప్పారు.

ఉస్మానియా వైద్యకళాశాల

పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రంగా వచ్చే జూన్ నుండి మార్పు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9: ఉస్మానియా వైద్యకళాశాలను వచ్చే జూను నుంచి అఖిల భారత పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రంగా మార్చనున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ నేడిక్కడ వెల్లడించారు.

నిర్యుద్ధసంధి: భారత్ ప్రతిపాదనకు పాకిస్తాన్ తిరస్కృతి

కాశ్మీర్ వివాదం ముందుగా పరిష్కారం కావాలని పాతపాట

తాష్కెంట్ చర్చలలో క్లిష్ట పరిణామం

తాష్కెంట్, జనవరి 8: భారత-పాకిస్తాన్ దేశాల నిర్యుద్ధ సంధిని కుదుర్చుకోవాలని తాష్కెంట్ అధినాయక సమావేశంలో భారతదేశం చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ తిరస్కరించినట్లు పాక్ ప్రతినిధి నేటి రాత్రి చెప్పారు.

కాశ్మీర్ సమస్య "న్యాయ సమ్మతంగాను, గౌరవ ప్రదంగాను" పరిష్కారం కానంతవరకు లేదా ఆ సమస్యను పరిష్కరించేందుకు మరో యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకొనగలిగే వరకు నిర్యుద్ధసంధి అప్రస్తుతమని కూడా ఆయన పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

భారత్ చేసిన నిర్యుద్ధ సంధి ప్రతిపాదనను నిరాకరించినట్లు పాకిస్తాన్ నేటి రాత్రి ప్రకటించడంతో భారత్ పాకిస్తాన్ అధినాయక సమావేశం చర్చలలో క్లిష్ట పరిస్థితి ఏర్పడింది.

కరించింది.

ఇరు వర్గాలు తాము ప్రాముఖ్యం ఇచ్చే అంశాలు ఆ ముసాయిదా పత్రాలలో పున్నాయని శ్రీ ఝా చెప్పారు.

సోవియట్ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తున్నట్లు ఆయన వివరించారు.

భారత్—పాకిస్తాన్ల మధ్య బల ప్రయోగం జరుగకుండా ఒక ఒప్పందం చేసుకోడానికి, ప్రకటన జరిపేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని మేము కోరుతున్నాము. తాష్కెంట్ చర్చలలో ఇదే మా ముఖ్యోద్దేశం అని శ్రీ ఝా చెప్పారు.

బల ప్రయోగం విసర్జనకు ఒక ప్రకటన జరగాలనే అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని భారత్ చేసిన సూచనను పాకిస్తాన్ ఆమోదించలేదని శ్రీ ఝా వివరించారు.

ఆయా అంశాలపై అభిప్రాయాలను పత్రాలపై పేర్కొన్న మీదట, కొంత పురోభివృద్ధి సాధించబడినట్లేనని ఆయన అన్నారు.

ఉభయ ప్రభుత్వాల వాదనలు ఏనాడో స్థిరీకరించబడినటువంటివని, అట్టి పరిస్థితిలో శీఘ్రంగా, గణనీయమైన ఫలితాలను ఆశించరాదని ... శ్రీ ఝా వివరించారు.

హవానా సభలో పాక్ ప్రతినిధి మృతి

హవానా, జనవరి 9: ...

డొమినికా రేడియో కేంద్రం అమెరికా సేన స్వాధీనం

అయూబ్ తో నేడు మళ్ళీ శాస్త్రి చర్చలు

తాష్కెంట్, జనవరి 8— ...

హవానా సభలో కాశ్మీర్ పై చర్చకు పాక్ విఫలయత్నం

హవానా, జనవరి 9: కాశ్మీర్ సమస్యను గురించి చర్చించరాదని ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా సమైక్యసాధన మహాసభ రాజకీయ సంఘం నిర్ణయించింది.

ఈ సమస్యను గురించి చర్చించాలని పాకిస్తాన్ చేసిన ప్రతిపాదనకు భారతీయ ప్రతినిధి వర్గం అభ్యంతరం తెలిపిన అనంతరం నిన్న రాత్రి రాజకీయ సంఘం ఈ నిర్ణయం తీసుకున్నది.

టోక్యో, జనవరి 9: వియత్నాం శాంతి కృషికై అధ్యక్షుడు జాన్సన్ ప్రత్యేకదూతగా పంపిన శ్రీ ఆర్విల్ హారిమన్ నేడు యిక్కడ నుంచి కాన్ బెర్రాకు పయనమై వెళ్ళారు. అక్కడ ఆయన ఆస్ట్రేలియా నాయకులతో చర్చలు జరుపుతారు.

కాశ్మీర్ పై ఏర్పడిన తగాదా ఫలితంగానే భారత, పాకిస్తాన్ల మధ్య ఉద్రిక్తత, సంఘర్షణ ఏర్పడినట్లు తెలియజెప్పడానికి పాకిస్తాన్ శతథా ప్రయత్నించిందని ఆయన చెప్పారు.

"కాగితం మీద సంతకం చేసినంతమాత్రాన శాంతి నెలకొనబోదు" అని చెప్పారాయన.

కాశ్మీర్ సమస్య చర్చింపనట్లయితే, నిర్యుద్ధ సంధి ప్రతిపాదన ఆమోదించబోమని పాకిస్తాన్ పేర్కొన్నది.

భారత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా నేటి రాత్రి పత్రికల వారితో మాట్లాడుతూ చర్చలలో పురోభివృద్ధి ఏమీలేదని అన్నారు.

భారత్—పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు కొన్ని ముసాయిదా పత్రాలను పరస్పరం మార్పిడి చేసుకున్నారు. నిర్యుద్ధ సంధి జరగాలనే భారత్ చేసిన ప్రధాన ప్రతిపాదనను పాకిస్తాన్ నిరా...

ప్రైవేటు వైద్య కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం విముఖత

సుశీలానయ్యర్ ప్రకటన: ఆలిండియా మెడికల్ సర్వీస్ త్వరలో అమలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, జనవరి 9: భవిష్యత్తులో ప్రయివేట్ వైద్యకళాశాలల స్థాపనకు భారత ప్రభుత్వం విముఖంగా ఉన్నదని కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నేడిక్కడ వెల్లడించారు.

దేశంలో ఇక ప్రయివేట్ కళాశాలలు ఉండరాదనీ, ఉన్న ప్రయివేట్ కళాశాలలలో విద్యాప్రమాణాలు ఉన్నతంగా లేకుంటే ... ప్రభుత్వం తీసుకోవాలని భారత ప్రభుత్వం ... కూడా ఆమె చెప్పారు.

దేశంలో ఇక వైద్య కళాశాలలను పెంచవలసిన అవసరం లేదంటూ ప్రాథమికంగా డాక్టర్లను తయారు కావడానికి బోధన ప్రమాణాలను అభివృద్ధి చేయాలనీ, ఉన్న వైద్య కళాశాలలలోను జిల్లా ఆసుపత్రులలో సర్వీసులలోను అభివృద్ధిని సాధించాలనీ ఆమె అన్నారు.



రిక్షాలో ప్రపంచ పర్యటన

శ్రీ బి. కె. మాణిక్యం లక్ష్యం

... 1963 జూలై 8న సైకిల్ రిక్షా మీద పర్యటన ప్రారంభించి ... ఇప్పటికి 6360 మైళ్ళు పర్యటించారు ...

హైదరాబాద్ లో యువకుని హత్య

ఎగ్జిబిషన్ (గ్రౌండ్స్) వద్ద సంఘటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9: ...

లారీ ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం

హైదరాబాద్ లో సంఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9: ...

ముగ్గురు జనాబ్ పోలీసుల వధ

పోలీస్ చౌకీపై నాగ ద్రోహుల దాడి ఫలితం

షిల్లాంగ్, జనవరి 8— ...

ఫ్రెంచి కొత్త మంత్రివర్గం

ఇదరు మాజీ ప్రధాన మంత్రులకు స్థానం

ఆజాద్, గోఖలే స్మారక తపాలాబిళ్లలు

ఈ నెలాఖరు జారీచేసేందుకు ఏర్పాట్లు / తంతి, తపాలాశాఖ కార్యక్రమం

...

బరోడా, జనవరి 8: ప్రైవేటు వర్తకులు తమవద్ద నిల్వవున్న సరుకులను జనవరి 16 లోగా అమ్మివేసుకొని వ్యాపారం నిలిపి వేయాలని బర్మా ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఆదేశించింది.

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

హాసన్ డివిజన్, హాసన్. తేది 22 డిశంబరు 1965

నోటిఫికేషన్

క్రిందవలెను ... హాసన్, ప్రభుత్వ ... డివిజనల్ ఫారెస్టు ఆఫీసు, హాసన్ డివిజన్, హాసన్, ... స్వీకరించబడును.

డిపో స్థలము	అమ్మకపు తేది మరియు కాలము	అమ్మకమునకు లభించు పరిమాణము	
1. ... డిపో, హాసన్.	1966 జనవరి 27తేది గురువారం	(1) ... Rd.	200 cm
		(2) టేక్ Rd.	300 cm
		(3) టేక్ ...	1000 నం. (వివిధ రకములు)
2. —డిటో—	1966 జనవరి 28 తేది శుక్రవారం	(1) ... Rd.	200 cm
		(2) ...	200 cm
		(3) ...	100 cm
3. —డిటో—	1966 జనవరి 29 తేది శనివారం	(1) ... Rd.	300 cm
		(2) ... Rd.	1500 cm

ప్రతి దినం వేలము ఉ. 10 గంటలకు ప్రారంభించబడును.

1. ...
2. ...
3. ...
4. ...
5. ...
6. ...
7. ...
8. ...

(సం) ఏ జి ...

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, హాసన్ డివిజన్, హాసన్.

నౌఖాళీ ప్రాంతాలలో ముజాహిద్‌ల అత్యాచారాలు

తూర్పు పాక్ శరణార్థుల వెల్లడి

తూర్పు పాకిస్థాన్‌లోని నౌఖాళీ జిల్లాలో ... ముజాహిద్‌లు దారుణ హింసా కాండ సాగిస్తున్నారని, అత్యాచారాలు జరుపుతున్నారని త్రిపురకు వచ్చిన శరణార్థులు చెపుతున్నారు.

ఉద్యోగుల పిల్లల సంఖ్యపై పరిమితి

కేరళ ప్రభుత్వం చర్యలు

త్రివేండ్రం, జనవరి 8: ...

సోవియట్ ప్రతినిధివర్గం విజయవాడకు రాక

విజయవాడ, జనవరి 9: ...

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

హైదరాబాదు, జనవరి 9: ...

కృష్ణాజిల్లాలో మైదా, గోధుమ సరఫరా

జిల్లా సప్లయ్ అధికారి వివరణ

బందరు, జనవరి 9: ...

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

... Tralicon. ఫోన్: 327 & 125



మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంతో అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ ఈ నెల 7 వ తేదీన సంభాషిస్తున్న చిత్రం. (శ్రీ బౌల్స్ ...)

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు ప్రాతినిధ్యం

విజయవాడ ఎ.ఎల్.టి.డి. సిబ్బంది సభలో సూచన

విజయవాడ, జనవరి 9: ...

క్రీడారంగం

రంజీట్రోఫీ క్రికెట్: 113 పరుగులకే మద్రాసు ఆలౌట్

బెంగుళూరు, జనవరి 9: ... మద్రాసు ... 113 పరుగులకే ... ఆలౌట్ అయింది.

హైదరాబాదుకు 4 వికెట్లకు 286 పరుగులు

... 116 ... 286 పరుగులు ...

హాకీలో బెంగుళూరుపై మద్రాసు గెలుపు

... 1—0 ... 2—0 ...

మొరార్జీతో ప. బెంగాల్ అధ్యక్షుని సమావేశం

కలకత్తా, జనవరి 8: ...

పంజాబు విభజనకు రాష్ట్ర ప్రభుత్వం విముఖత: నందాతో రాంకిషన్ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 9: ...

ఎకరాకు రెండు టన్నుల పంట

కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అభ్యర్థన

ఎకరాకు కనీసం రెండు టన్నుల పంటనైనా పండించవలసినదని రైతులను కేంద్ర ఆహారమంత్రి నేడు విజ్ఞప్తి చేశారు.

వర్థమాన దేశాలతో రష్యా వాణిజ్యం

—భారత్‌కు ప్రథమ స్థానం

సోవియట్ యూనియన్, వర్థమాన దేశాలతో జరుపుతున్న వాణిజ్యంలో భారత్‌కు ఇప్పుడు ప్రథమస్థానం లభించిన దని టాస్ వార్తా సంస్థ తెలిపింది.

1966—70 ...

40 పరిశ్రమలకు సోవియట్ యంత్రాలు

న్యూఢిల్లీ, జనవరి 8: ... 1970 ... 20 కోట్ల ... 15 లక్షల ... 35 కోట్ల ... 5 కోట్ల ...

...inted and ...u lishe for Nageswa a Rao I st tes (rivate) Lt . b S. R dhekrishna at the Andhra P trika Press, andhinagar, Vij yawa a-3. E tor: . Sambhu Prasad. Phone: Vija awada 2667, 2 60.